శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త

## భక్తిశ్రద్ధలతో తహలీల్ ఫాతేహా



**అనుమసముద్రంపేట, సెప్టెంబర్25, ప్రభాతవార్త:** మండలంలోని స్థానిక పుణ్యక్షేత్రమైన శ్రీహజరత్ ఖాజా రహమతుల్లా నాయెబే రసూల్ మా హబీబా అమ్మజాన్(దొరసానమ్మ) ల గంధమహోత్సవంలో భాగంగా సోమవారం ముగింపు తహలీల్ ఫాతేహా ఖత్మే ఖురాన్ చదివింపులు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దర్గా ఇఒ మహ్మద్ హుసేన్ పర్యవేక్షణలో దర్గా పీఠాధిపతి ఎస్‌జిఎన్ హఫీజ్‌పాషా ఆధ్వర్యంలో హజరత్ వారి జపమాలను భక్తులకు దర్శనం చేయించారు. ప్రత్యేక భక్తి కీర్తనలు పాడారు. ఫకీర్లు జరీబు విన్యాసాలు చేశారు. ఖురాన్‌ఖాని చదివింపులుల అనంతరం హజరత్ అమ్మవార్ల సమాధులకు గంధలేపనం చేసి భక్తులకు గంధ ప్రసాదాలు పంచిపెటాటరు. తహలీల్ ఫాతేహా సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై హజరత్ , అమ్మవార్ల ను దర్శించుకున్నారు. ఈసందర్భంగా సంగం సిఐ రవినాయక్, పేట ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రారంభమైన ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికలు




**నెల్లూరు, సెప్టెంబరు25 ప్రభాతవార్త-విద్య** జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో జిల్లా స్థాయి క్రీడాపోటీలకు అండర్-14,17 విభాగాల్లో బాలురు,బాలికల క్రీడా జట్ల ఎంపికలను నిర్వహించారు. ఫుట్‌బాల్, క్రికెట్, జిమ్నాస్టిక్స్, ఖోఖో, బ్యాడ్మింటన్, టెన్నీస్, బేస్‌బాల్ వంటి క్రీడాపోటీల్లో ఎంపికలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిని జిల్లా జట్లకు ఎంపిక చేయటం జరిగింది. ఈ క్రీడాపోటీల ప్రారంభోత్సవంలో జిల్లా క్రీడాప్రాధికారసంస్థ సిఈఓ నాగరాజకుమారి, జిల్లా ఉప విద్యాశాఖ అదికారిణి పి.ప్రసన్నలక్ష్మీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు విద్యార్థులకు చదువుతోపాటూ క్రీడలకు కూడా ఎంతో అవసరమన్నారు. విద్యార్థుల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు ఎస్‌జిఎఫ్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. అనంతరం ఎస్‌జిఎఫ్ కార్యదర్శి ఎన్.విజయ మాట్లాడుతు జిల్లాస్థాయి ఎంపికలను నాలుగురోజులపాటూ ఏసీస్టేడియంలో నిర్వహించనున్నామన్నారు. ఇందులోభాగంగా తొలిరోజు అనేక క్రీడాంశాల్లో ఎంపికలను నిర్వహిచంటం జరిగిందన్నారు. అనంతరం పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌డిఓ చీఫ్‌కోచ్.ఆర్‌కె.యతిరాజ్, జిల్లా వ్యాయామవిద్య ఉపాధ్యాయసంఘం జిల్లా అధ్యక్ష్య,కార్యదర్శులు ఎన్.ప్రభాకర్‌రెడ్డి, పి.థామస్ పీటర్, పిఈటీ అసోసియేషన్‌సభ్యులు, కార్యవర్గ సభ్యులు, మండల నియోజకవర్గ సో ర్ట్స్ కో ఆర్డినేటర్స్, తదితరులు పాల్గొన్నారు.

## కోనలో నేటి నుండి 29 వరకు స్వామి వారి పవిత్రోత్సవాలు

**పెంచలకోన(రాపూరు), సెప్టంబరు25ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో ఈ నెల26వ తేది మంగళవారం నుండి ఈ నెల 29వ తేది శుక్రవారంశ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ సహాయక కార్యనిర్వహణాధికారికోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు.ప్రతి నిత్యం స్వామి వారికి జరిగే పూజల ఆందు తెలిసి తెలియక జరిగే సకల దోషాలనివారణార్ధం ఈ పవిత్రోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చక స్వాములు తెలిపారు. పవిత్రోత్సవాలలో బాగంగా 26వ తేది మంగళవారం సాయంత్రం అంకురార్పణ కార్యక్రమం,శ్రీవారి పవిత్రముల ప్రతిష్ఠ,స్వామి వారికిస్నపన తిరుమంజనం కార్యక్రమాలు, రెండవ రోజు 27వ తేది బుదవారం ఉదయం ధ్వజతోరణ,ధ్వజ కుంభారాధన,శ్రీవార్లకు స్నపన తిరుమంజనం, పవిత్రముల సమర్పణ, సాయంత్రం చతుస్థానార్చన, వేద,ప్రభంద పారాయణం,విశేష హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. 3 వరోజు 28వ తేది గురువారం ఉదయం చతుస్థానార్చన,విశేషహోమం, సాయంత్రం వేద ప్రభంద పారాయణాలు, విశేష హోమం, నాలుగవ రోజు 29వ తేది శుక్రవారం ఉదయంచతుస్థానార్చాన, వేద ప్రభంద పారాయణములు, విశేష హోమం, శ్రీవార్లకు స్నపన తిరుమంజనం, మహా పూర్ణాహుతి,మహా కుంభ ప్రోక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారి కృపకుపాత్రులు కావాలని ఇఓ కోరారు.

## రైల్వే నేరాలపై సమీక్షలో రైల్వే ఎస్పీ చౌడేశ్వరి



**నెల్లూరు క్రైమ్, సెప్టెంబరు 25,ప్రభాతవార్త** నగరంలోని స్థానిక రైల్వే డీఎస్పీ కార్యాలయంలో గుంతకల్ రైల్వే ఎస్పీ చౌడేశ్వరి ఆధ్వర్యంలో నెల్లూరు, తిరుపతి, ప్రకాశం జిల్లాల రైల్వే పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చౌడేశ్వరి మాట్లాడుతూ రైలు ప్రయాణికుల భద్రతపై గట్టి నిఘా ఉంచాలని, అలాగే కూడా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని పోలీసు అదికారులకు తెలిపారు. రైలు ప్రయాణాల్లోగత కొద్ది కాలంగా గంజాయి సరఫరా చేస్తున్న నేరస్తుల కదలికలపై అలాగే గంజాయి ఉపయోగిస్తున్న వారిపై కూడా గట్టి చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. నేరాల పురోగతిపై మహిళలు, పిల్లల భద్రతపై, ఇతర రాష్ట్రాల సంబంధించిన రైల్వే కేసుల్లో దొంగిలించబడిన సొత్తును రికవరి విషయంలో శ్రద్ధ చూపి నేరస్తులను అరెస్టు చేయాలని బాధితులు న్యాయం చేసే విధంగా రైల్వే పోలీసులు విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. రైల్వే పోలీసు సిబ్బంది యొక్క సమస్యలను గుర్తించి తెలుసుకొని ఆ సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి తగు చర్యలకు ఆదేశించారు.నెల్లూరు రైల్వే డీఎస్పీ మల్లిఖార్జున రావు, ఒంగోలు రైల్వే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌బాబు, నెల్లూరు రైల్వే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భుజంగరావు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, సుళ్లూరుపేట రైల్వే సబ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## నెలవారీ నేర సమీక్షలో జిల్లా ఎస్పీ



**నెల్లూరు క్రైమ్, సెప్టెంబరు 25,ప్రభాతవార్త** నగరంలోని స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి తన కార్యాలయంలో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీసు అధికారులతో సమీక్షించారు. జిల్లాలో చోటు చేసుకున్న పెండింగ్ గ్రేవ్, నాన్ గ్రేవ్, ఆస్తి సంబంధిత నేరాలలో విచారణ గురించి సర్కిల్ వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపటం, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడపటం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని హెచ్చరించారు. నో యాక్సిడెంట్ వీక్‌పై ప్రణాళికలు రచించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించి బ్లాక్ స్పాట్‌లలో తీసుకోవాల్సిన చర్యలు, మెలుకువలపై దిశా నిర్ధేశం చేశారు. స్పందన, జేకేసీ ఫిర్యాదులలో తక్షణం స్పందించాలని ఆదేశించారు. మహిళలు, బాలికల మిస్సింగ్ కేసులను మొదటి ప్రాధాన్యత కేసులుగా స్వీకరించి, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా త్వరితగతిన చేదించి వారి కుటుంబ సభ్యులకు అప్పచెప్పడం మన బాధ్యత అని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్లను త్వరితగతిన అమలు పరచాలని పేర్కొన్నారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణపై నిరంతర నిఘా ఉంచి, ఉక్కుపాదం మోపాలని, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్‌పై ప్రత్యేక దృష్టి సారించే విదంగా చర్యలు తీసుకోవాలని ఆయా స్టేషన్ సిబ్బందికి తెలిపారు. పోలీసు అధికారులకు సైబర్ నేరాలపై శిక్షణ ఇస్తామని, అవగాహణ పెంచుకోవాలని, వాటిపై తక్షణమే స్పందించాలని, బ్యాంక్ అధికారుల సమన్వయంతో దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్‌డీపీఎస్ కేసులలో పాత నేరస్తులై ఉండి ప్రస్తుతం యాక్టివ్‌గా ఉన్న వారిపై నిఘా పెంచాలని ఆదేశించారు. ప్రయార్టీ కేసుల స్థితిగతులను పరిశీలించి సమర్ధవంతంగా గుడ్ కోర్ట్ ట్రయిల్ మానిటరింగ్ చేయాలని, ఆయా కేసులలో పూర్తి స్థాయిలో విచారణ త్వరితగతిన పూర్తి చేసి, ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి ముద్దాయిలకు తప్పనిసరిగా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, కేసులు వీగిపోకూడదు తద్వారా బాధితులకు న్యాయం జరుగుతుందని సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ అండ్ నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పీఓసీఎస్‌ఓ అండ్ రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సీఆర్ పీసీ కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డీపీఓకు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్‌బీడబ్ల్యూఎస్, ఎన్‌డీపీఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎస్పీ. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ(అడ్మిన్), క్రైమ్, లీగల్ అడ్వైజర్, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## అధికార భాషా సంఘం అధ్యక్షులుకు ఘనస్వాగతం పలికిన జిల్లా అధికారులు



**నెల్లూరు,సెప్టెంబరు25 ప్రభాతవార్త-విద్య** వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఒక్కరోజు పర్యటనలో భాగంగా నెల్లూరు నగరానికి చేరుకున్న అధికారభాషా సంఘం అధ్యక్షులు విజయబాబుకు జిల్లా విద్యాశాఖ అధికారిని గంగాభవాని, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.సదారావులు సోమవారం నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్‌లో పుష్పగుచ్చాలు అందించి ఘనస్వాగతం పలికారు. కాగా నేడు టౌన్‌హాల్‌లో సింహపురి సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలోనిర్వహించనున్న ఎస్పీబాలసుబ్రహ్మణ్యం కు నివాళులు, అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంతో పాటూ కలెక్టరేట్‌లో నిర్వహించనున్న పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు.

## నెల్లూరు జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్‌గా భుజంగరావు



**నెల్లూరు క్రైమ్, సెప్టెంబరు 25,ప్రభాతవార్త** రైల్వే పోలీసు శాఖలో సాదారణ బదిలీలో భాగంగా నెల్లూరు జీఆర్పీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా గుంటూరు వీఆర్వో ఉన్నటువంటి భుజంగరావు సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు పరిధిలో రైల్వే ప్రయాణికుల భద్రత తన ముఖ్య లక్ష్యమని, అసాంఘిక కార్యకలాపాలపై గట్టి నిఘా ఉంచి నేరాలు అదుపుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# సంతృప్తికర స్థాయిలో అర్జీలను పరిష్కరించాలి



**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 25,ప్రభాతవార్త** జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ప్రజల నుంచి అందే అర్జీలు మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా సంతృప్తి కరస్థాయిలో సకాలంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్, డీఆర్ఓ వెంకట నారాయణమ్మ, తెలుగు గంగ ప్రాజెకుటన స్పెషల్ కలెక్టర్ చిన్న ఓబులేషుతో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖల జిల్లా అధికారులు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒకసారి వచ్చిన అర్జీ మళ్లీ మళ్లీ రాకుండా సమస్యను పరిష్కరించేలా సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో వచ్చిన అర్జీలే మళ్లీ వస్తున్నాయని అలాంటి అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అర్జీదారులను పిలిపించి పరిష్కారం చేయగలిగినవి చేయాలని, లేని పక్షంలో ఎందువలన పరిష్కారం చేయలేకపోతున్నామో స్పష్టంగా వివరించాలన్నారు. నిర్దిష్ట గడువులోగా అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, డీఎంహెచ్‌ఓ పెంచలయ్య, డీపీఓ సుస్మిత, హౌసింగ్ పీడీ నాగరాజు, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను పరిశీలించి ఖచ్చితమైన సమాధానం అందించండి



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 25,ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులను క్షుణ్ణంగా విచారించి పునరావృతం కాకుండా పరిశీలించి ఖచ్చితమైన సమాధానం అందించాలని నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. కార్యాలయంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమీషనర్ పాల్గొని డయల్ యువర్ కమీషనర్ కార్యక్రమంలోభాగంగా ప్రజల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్‌ను నేరుగా మాట్లాడారు. వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను కమీషనర్ సంబంధిత విభాగం అధికారులకు తెలియజేసి సూచించిన గడువులోపు నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను కమీషనర్ స్వీకరించారు. అందుకున్న సమస్యలకు నిర్దిష్ట గడువులోపు పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను కమీషనర్ ఆదేశించారు. సమస్యలు పునరావృతం కాకుండా నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. ఆస్తిపన్ను, మంచినీటి కుళాయి పన్నులను బకాయిలు లేకుండా వసూళ్లు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగర వ్యాప్తంగా డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ తొలగింపు తదితర పారిశుధ్య నిర్వహణ పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని శానిటేషన్ అధికారులకు సూచించారు. నగర వ్యాప్తంగా మంచినీటి సరఫరా పార్కుల నిర్వహణ పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కమీషనర్ ఆదేశించారు. స్పందన సమస్యలకు సంబంధిత విభాగాల ఉన్నతాధికారుల అనుమతుల మేరకు నాణ్యమైన పరిష్కారం అందించి క్లోజ్ చేయాలని క్రిందిస్థాయి సిబ్బందికి కమీషనర్ సూచించారు. అదే విధంగా టిడ్కో గృహాలకు సంబంధించి వస్తున్న అభ్యర్ధనలను విచారించి అర్హులందరికి గృహాలు కేటాయించాలని సూచించారు. జగనన్నకు చెబుదాం 1902, స్పందన, ఏపీ సేవా పోర్టల్‌లను నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రతి రోజు మూడు సార్లు పరిశీలించుకోవాలని సూచించారు. స్పందన ఎండార్స్మెంట్ అందరికి అర్ధమయ్యేలా ఉండాలని, సెక్షన్లు టెక్నికల్ విషయాలను పొందుపరచాలని కమీషనర్ సూచించారు. స్పందన అర్జీలను సంబంధిత విభాగాల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం అందించాలని సూచించారు. విభాగాల ఉన్నతాధికారులు వారంలో తమకు కేటాయించిన 4 సచివాలయాలను తప్పనిసరిగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించాలని నోటీసు బోర్డుల ద్వారా సమాచారం ప్రజలకు అందేలా పర్యవేక్షించాలని కమీషనర్ ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నారుమళ్లను పరిశీలించిన రీజనల్‌మేనేజర్

**మర్రిపాడు, సెప్టెంబర్25, ప్రభాతవార్త:** పొగాకుబోర్డ్ రీజనల మేనేజర్ లక్ష్మణరావ్ సోమవారం డిసిపల్లి , నెల్లూరుపాళెం, టి.ముస్తాపురం గ్రామాల్లోని పొగాకు నారుమడులను పరిశీలించారు. అనంతరం రైతులతో అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు బోర్డు అనుమతించిన బ్యారన్‌కు 2.9హెక్టార్లలో విస్తీర్ణంలో మాత్రమే పంటను సాగు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పొగాకు పంట సాగు పెరుగుతుందని అధికంగా పొగాకు పంట పండించడం వలన డిమాండ్ తగ్గి సరైన ధర అందక నష్టం వచ్చే ప్రమాదంఉందన్నారు. వివిధ దేశాల్లో పొగాకు సాగు ,దిగుబడి నాణ్యతను పెంచుకొని అధిక లాభాలు పొందాలన్నారు. బ్యారన్లను అధిక ధరలకు కౌలుకు తీసుకొని పొగాకు పంట వేయడం వలన నష్టాలు వస్తాయని వీలైనత వరకు పెట్టుబడులు తగ్గించుకోవాలన్నారు. పొగాకుబోర్డు అనుమతిలేకుండా కొత్త బ్యారన్లు కట్టిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి రైతు పచ్చిరొట్ట ఎరువులను పెంచడం వలన మంచి దిగుబడి, నాణ్యమైన పొగాకు పండించవచ్చన్నారు. ప్రతి రైతు వారి బ్యారన్‌ను రెన్యువల్ చేయించుకొని ఎరువులు ఇండెంట్ ఇచ్చిన వారు తగిన డాక్యుమెంట్స్ పొగాకు బోర్డుకు వచ్చి ఎరువులు వీలైనంత తొందరగా తీసుకు వెళ్ళాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్, పొగాకు బోర్డు సిబ్బంది, ఐటిసి

# ఆన్‌లైన్ వ్యామోహంతో మోసపోవద్దు



**నెల్లూరు క్రైమ్, సెప్టెంబరు 25,ప్రభాతవార్త** నగరంలోని స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 112 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రేమ పేరుతో వంచించి పెళ్లి చేసుకోకుండా మహిళలను మోసం చేసే ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, బాధితులకు న్యాయం చేయాలని ఆయా సిబ్బందికి తెలిపారు. ఆన్‌లైన్‌లో పలు రకాల వ్యాపారాల పేరిట సులభంగా అధిక నగదు సంపాదించవచ్చని ఆశ చూపించి నగదు తీసుకొనే నకిలీ సంస్థల జోలికి వెళ్ళొద్దని, వాటి పట్ల ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నమోదు కాబడిన దొంగతనం కేసులో బృందాలను ఏర్పాటు చేసి చోరీ సొత్తును రికవరి చేసి బాధితులకు అందజేయాలని, కోర్టు ఉత్తర్వులు, పెండింగ్ వారెంట్‌లను తక్షణం జాప్యం లేకుండా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. భూ స్థలం, ఆస్తి గ్రామాల సరిహద్దులు, నకిలీ పత్రాలకు సంబంధించిన వివాదాలను అతి సున్నిత అంశాలను పరిగణించి శాంతిభద్రతలకు విఘాతం లేకుండా న్యాయపరమైన సూచనలతో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్పందన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేసేలా ఆదేశాలు జారీ చేశారు. స్పందనలో సైబర్, దొంగతనం, భూ ఆస్తి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, అనధికార చీటీలు, ఉద్యోగాలు, కుటుంబ కలహాలు, వృద్ధ తల్లిదండ్రులు వేదింపులు, భర్త అత్తారింటి వేదింపులు, నమోదైన కేసులలో పురోగతి, ఇతర వివాదాలు, సమస్యల ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) హిమవతి, క్రైమ్ ప్రసాద్, ఏఆర్ డీఎస్పీ, ఎస్‌బీ సీఐలు, కంప్లైంట్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విదానాన్ని అమలు చేయాలంటూ ఫ్యాక్టో ఆందోళన




**నెల్లూరు,సెప్టెంబరు25 ప్రభాతవార్త-అర్బన్** సిపిఎస్, జిపిఎస్‌లు తమకు అవసరం లేదని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని అమలు చేయ్యాలని ఫ్యాక్టో నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఫ్యాక్టో రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఉపాధ్యాయ సంఘాలు ఉమ్మడిగా నగరంలోని స్థానిక కల్టెకర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్బంగా ఫ్యాక్టో జిల్లా చైర్మన్ సురేంద్ర, కార్యదర్శిచిట్టేటి రమేష్ లు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను తుంగలో తొకి ్కందన్నారు. ఎటువంటి భరోసా లేని జిపిఎస్‌ను ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నాయన్నారు. కానీ ఉద్యోగులపై బలవంతంగా ఈ విధానాన్ని రుద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవటం దారుణమన్నారు. ప్రభుత్వం జిపిఎస్ విధానాన్ని బలవంతంగా అమలుచేసేందుకు ఆర్డినెన్స్ ఇస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ ప్రభుత్వం ఉద్యోగులకు అన్నీ రివర్స్ విధానాలు అమలు చేస్తూ వారి మనోభావాలతో చెలగాటం ఆడుతుందనా న్నరు. వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిరంజీవి, రాజమనోహార్, హాజరత్, బొచ్చు డేవిడ్ చినబాబు, రాజ్, అచ్చయ్య, దశరధరాములు, పిచ్చిబాబు, వేణుగోపాల్, మాల్యాద్రి, కృష్ణారెడ్డి, ప్రసాద్, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతంగా నీటి కొలను

**వరికుంటపాడు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** మండలంలోనీ తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఉన్న చెరువు వద్ద శర వేగంగా సాగుతున్న నీటి కొలను పనులను క్వాలిటీ కంట్రోలర్ ఎఈ వెంకటరెడ్డి , ఇరిగేషన్ ఎఈ అంకులయ్య లు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి, అన్ని వసతులతో నీటి కొలను ఏర్పాటు చేస్తుందనీ, అలాగే ఇక్కడ సాగుతున్న నిర్దిష్ట ప్రమాణాలు పాటిస్తున్నారన్నారు. ఈ కొలను త్వరితి గతిన పూర్తి చేసి , ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. నీటి కొలను ను సుమారు 70 లక్షల రూపాయల వ్యయంతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది , ప్రజలు సేద తీరే విధంగా బల్లాలు, చెరువు కట్టకు ఇరువైపులా మొక్కలు నాటి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనీ సూచించారు. అనంతరం చెరువు కట్టపై జరుగుతున్న లెవలింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమములో ఉదయగిరి మాజీ మార్కెట్ కమీటి చైర్మన్ షేక్ అలీ అహ్మద్ , తిమ్మారెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచ్ షేక్ రసూల్ తదితరలు పాల్గొన్నారు.

## జగనన్న ఆశయాలకు తూట్లు .....

### రేషనలైజేషన్ పేరుతో వి.ఎ.ఎ లు తగ్గింపు అన్యాయం

**దుత్తలూరు(వరికుంటపాడు), సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎంతో ధృడ సంకల్పంతో రైతు సంక్షేమం కోసం పాటు పడుతూ, ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలకు కూడా ఆదర్శంగా నిలిచిన రైతు భరోసా కేంద్రాలను ఇప్పుడు రేషనలైజేషన్ పేరుతో తగ్గింపు కు పూనుకోవడం , మెట్ట ప్రాంతం అయిన ఉదయగిరి నియోజకవర్గంలో ఉన్న రైతన్నలకు ఇబ్బందికరం అంటూ ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలోని ఉదయగిరి, సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు మండలాల గ్రామ వ్యవసాయా సహాయకుల సంఘం నేతలు సోమవారం ఉదయగిరి నియోజక వర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. సోమావారం దుత్తలూరు క్యాంపు కార్యాలయం కు తరలివచ్చి తమ సమస్యల పై వినతి పత్రాన్ని అందజేశారు. ఉదయగిరి మండలంలో రేషనలైజేషన్ లో 12 మంది సిబ్బందినీ, సీతారామపురం మండలంలో 6 మంది సిబ్బందినీ, దుత్తలూరు లో 7 మంది నీ, వరికుంటపాడు మండలంలో 6 మంది నీ, మర్రిపాడు మండలంలో 7 మంది వ్యవసాయ శాఖ సిబ్బంది నీ కోల్పోవడం జరుగుతుందనీ, దీని వలన రైతులకు అందించే సేవలు సక్రమంగా జరగవనీ తెలిపారు. స్పందించిన నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి, పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

## కుస్తీపోటీల్లో బట్టేపాడు ఉన్నతపాఠశాలకు రజతం

**ఆత్మకూరు, సెప్టెంబర్25, ప్రభాతవార్త:** మండలంలోని బట్టేపాడు హైస్కూల్ విద్యార్థిని ఎ.అర్చన 9వ తరగతి విద్యార్థిని రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల్లో రజత పతకం కైవశం చేసుకుంది. ఈసందర్భంగా పాఠశాలలో అర్చనను, వ్యాయామ ఉపాధాయయుడు కె.వెంకటకృష్ణయ్యను ఘనంగా సన్మానించారు. బట్టేపాడు హైస్కూలుకు చెందిన ముగ్గురు విద్యార్థినిలు ఇటీవల నెల్లూరులో జరిగిన పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికయ్యారు. ఈముగ్గురు బాలికలు కృష్ణజిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల్లో పాల్గొనగా అక్కడ అర్చన మెరుగైన ఆటను ప్రదర్శించి రజిత పతకాన్ని గెలుచుకుంది. గ్రామీణ ప్రాంతమైన బట్టేపాడు హైస్కూల్ నుండి పాఠశాలకు చెందిన విద్యార్థి రాష్ట్ర స్థాయిపోటీల్లో గెలుపొంది రజిత పతకం గెలుచుకోవడంతో పాఠశాల హెడ్మాస్టర్ ఇ.పెంచలయ్య ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మొదట గ్రామంలో ని సచివాలయ కేంద్రం నుండి హైస్కూల్ ప్రాంగణం వరకు పాఠశాల సిబ్బంది విద్యార్థులు బ్యానర్‌ను చేతబట్టి తప్పెట్ల మోతల మధ్య ర్యాలీ నిర్వహించారు తమ పాఠశాలకు పేరు తెచ్చేలా సిల్వర్ పతకం సాధించిన అర్చనను , వ్యాయామ ఉపాధాయయులు కృష్ణయ్యను పాఠశాల సిబ్బంది, విదాయర్థులు, వారి తల్లిదండ్రులు, స్కూల్ ప్రాంగణంలోకి పూలు చల్లుతూ ఎంతో సంతోషంతో సోమవారం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థినిని, వ్యాయామ ఉపాధ్యాయుడిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. బేట్టపాడు హైస్కూల్లో నిర్వహించిన ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు ఆంధ్రప్రదేశ్ ఉపాధాయయ సంఘం , ఆత్మకూరు అధ్యక్షులు పి.పవన్‌కుమార్ హాజరై అర్చ నను అభినందించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. తన ఆట మరింతగా మెరుగు పరచు కొని జాతీయస్థాయిలో బంగారు పతకాన్ని సాధిస్తానని విజేత అయిన అర్చన, వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకట కృష్ణయ్యలు తెలిపారు.

## కౌన్సిలర్ మృతిపై ఎమ్మెల్యే దిగ్భ్రాంతి



**ఆత్మకూరు, సెప్టెంబర్25, ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపాల్టీ 12వ వార్డు కౌన్సిలర్ కొండాయుగలక్ష్మి ఆకస్మికంగా మృతిచెందారు. ఈసమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే మేపాటి విక్రమ్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శాసనసభా సమావేశాల్లో ఉన్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కౌన్సిలర్ కొండా యుగలక్ష్మి భర్త వైఎస్ఆర్‌సిపి నాయకులు కొండా వెంకటేశ్వర్లుకు ఫోన్‌ద్వారా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. వార్డు కౌన్సిలర్ కొండా యుగలక్ష్మి మృతి చాలా బాధాకరమని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## గ్రామాల మాట - అభివృద్ధి బాట

**ఆత్మకూరు, సెప్టెంబర్25, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరు చేసే నిధులను ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంత ప్రజల్లో మాటలతో అభివృద్ధికి బాటలు వేయుస్తున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో మున్సిపాల్టీ , ఆరు మండలాల్లో మొత్తం 93సచివాలయాలు ఉండగా ఇప్పటివరకు ఎమ్మెల్యే 78 సచివాలయాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తి చేశారు. నాలుగు సంవత్సరాల కాలంలో ప్రతి కుటుంబానికి అందజేసిన సంక్షేమాన్ని వివరిస్తూ ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే నిధులతో ప్రజలకు అవసరమైన పనులు చేయిస్తుండడంతో అవి సద్వినియోగమవుతున్నాయి. ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి నిధులను ఏ విధంగా ఖర్చు చేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందోనన్న విషయాన్ని గ్రామస్తులను అడిగి అధికారుల ద్వారా సమీక్షా సమావేశాలు నిర్వహించి ప్రాధాన్యత మేరకు గుర్తించి పనులు పూర్తి చేస్తుండడంతో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జగనన్నకు చెబుదాం అద్భుతమై కార్యక్రమం



**సంగం సెప్టెంబర్ 25ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని ఎంపిడిఓ కార్యాలయంలో జగనన్న చెబుదాం కార్యక్రమాన్ని తహసిల్దారు నాగరాజు, ఎంపిడి గోపి, నిర్వహించారు. ఈకార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం అవుతున్నాయని వారు తెలిపారు. ప్రజలు 1902 పోన్‌నెంబర్‌కి పోన్ చేస్తే వారి సమస్యను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందని ఆయన తెలిపారు. ప్రతి సోమవారం ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్ని శాఖల అధికారులు ఇందులో పాల్గొనడం జరుగుతుందని అధికారులు వివరించారు. ఇఒపిఆర్‌డి రమేష్ , హౌసింగ్ ఏఇ ఖరిముల్లా, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మావతి, పలుశాకల అధికారులు, సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాల్లో అలసత్వం తగదు



**వరికుంటపాడు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** జగనన్న లేఅవుట్ల లో జరుగుతున్న గృహ నిర్మాణాల్లో ప్రమాణాలు తప్పక పాటించాలనీ , ఎలాంటి అలసత్వం వహించవద్దనీ ఎంపిడిఓ చేవూరి.శ్రీదేవి అన్నారు. మండలంలోని దక్కనూరు, తూర్పు రొంపిదొడ్ల గ్రామాల్లో జరుగుతున్న పనులను సోమవారం ఆమె పరిశీలించి, సిబ్బంది కి తగిన సలహాలు అందజేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి గృహ లు అందించాలనే ధ్యేయంతో జగనన్న లేఅవుట్ల లో నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. ఈ నిర్మాణాలు త్వరితి గతిన పూర్తి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమములో హౌసింగ్ ఎఈ ఎఫ్రాయిమ్, వర్కు ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## కెఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా పేదలకు చేయూత




**అల్లూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త** కెఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కందల రాజారెడ్డి తండ్రి శివరామిరెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా సోమవారం పేద ప్రజలకు తోపుడు బండ్లను, పాఠశాలలకు స్టీల్ డ్రమ్ములను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ రాజారెడ్డి మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం ట్రస్ట్‌ను నెలకొల్పి పేద ప్రజలకు, మండల ప్రజలకు అందుబాటులో వుండే విధంగా దహనసంస్కారాలు నిర్వహించుకునేందుకు పేద ప్రజలకు మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం, అంత్యక్రియలు జరుపుకునేందుకు అంతిమ రథంను, మృతదేహం భద్రపర్చేందుకు ఫ్రీజర్ అందజేస్తున్నానన్నారు. రామకృష్ణ క్రీడా మైదానంలో యోగా శిక్షణ కేంద్రాన్ని, నిరుద్యోగుల ఉపాధి కొరకు డ్రైవింగ్ శిక్షణకు ఉచిత వాహనాన్ని, పలు పాఠశాలలో చిన్నారులు ఆడుకునేందుకు క్రీడా వస్తువులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ రోజు 5వ వర్ధంతి సందర్భంగా చిరు వ్యాపారం చేసుకునే పేద ప్రజలకు 25 తోపుడు బండ్లను, పాఠశాలలో విద్యార్థుల తాగునీటికి ఉపయోగపడే స్టీల్ డ్రమ్ములను అందజేశామన్నారు. రాబోవు రోజుల్లో పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా ట్రస్ట్ సేవలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఆర్ ట్రస్ట్ సభ్యులు దేవిరెడ్డి దశరధరామిరెడ్డి, రామకృష్ణ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆలేటి హరిప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు మేడా రామకృష్ణారెడ్డి, పి.శ్రీనివాసులు, కెఎస్ఆర్ ట్రస్ట్ నిర్వాహకురాలు అనురాధ, ట్రస్ట్ సభ్యులు జోసఫ్, సుధీర్, కమల్‌సింగ్, ప్రసాద్‌రెడ్డి, బత్తుల శ్రీకాంత్, కృష్ణవేణి, షేక్ అల్లాబక్షు, యోగా గురువు మల్లికార్జున, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాపై అవగాహన కలిగి వుండాలి



**కావలి రూరల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త** మూమెంట్ ఇండియా సూచనల మేరకు ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బీ ఆధ్వర్యంలో కావలి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో సోమవారం మానవ అక్రమ రవాణాపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు పాల్గొని మాట్లాడారు. మానవ అక్రమ రవాణా గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నైతిక విలువలు, బాల్య వివాహాలు, విద్య యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. తల్లిదండ్రుల ముఖ్యపాత్ర, సమాజంలో ఆడ పిల్లల చదువుతో పాటు వాళ్ళను వాళ్లు రక్షించుకునే విధంగా అవగాహన కలిగి వుండాలని తెలిపారు. రవాణా, ప్రేమ పేరుతో, పెళ్లి పేరుతో, ఉద్యోగం పేరుతో రకరకాలుగా ప్రలోభాలు పెట్టి మానవ అక్రమ రవాణా చేయడం, వారి నుండి అవయవాలు తీసుకోవడం, వారిని వ్యభిచార గృహాలకు విక్రయించి సొమ్ము చేసుకోవడం జరుగుతుందని యువతీ యువకులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. చట్టాలపై అవగాహన కలిగి వుండాలని తెలిపారు. అనంతరం మానవ అక్రమ రవాణాకు సంబంధించిన ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఎస్.వెంకయ్య, మట్టా కొండయ్య, స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, వియయయన్ఆర్ మాలి, రాయపాటి దిలీప్‌కుమార్, జమీర్, రఫీ అహ్మద్, ప్రసాదరావు, అజిత్‌బాబు, మహ్మద్ అలీంబేగ్, సోమిశెట్టి బ్రహ్మయ్య, హరినాథ్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం



**వింజమూరు, సెప్టెంబర్25, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం చేపట్టారని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వింజమూరు పంచాయతీపరిధిలోని 2వ సచివాలయంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఆప్రాంత ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ కాలేషాలు గజమాలతో రాజగోపాల్‌రెడ్డికి స్వాగతం పలికారు. సచివాలయ పరిధిలోని ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు గతమెన్నడూ లేని విధంగా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి 50కుటుంబాలకు ఒక వాలంటీర్ ద్వారా సంక్షేమ కార్యక్రమాలను చేరవేస్తున్నా రన్నారు. ప్రస్తుతం జరుగుతున్న గడపగడపకు జరుగుతున్న కార్యక్రమాల్లో జరుగుతున్న అభివృద్ధిపై దృష్టి సారించారన్నారు. ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా సాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ రేవూరి శ్రీనివాసులురెడ్డి, సీనియర్ నాయకులు, మాజీ కన్వీనర్లు గువ్వలకృష్ణారెడ్డి, మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ పల్లా ప్రసాద్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ ఆనంగి రాజేష్, నాయకులు గోపిరెడ్డి రమణారెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, అంకినపల్లి నర్సింహారెడ్డి, మద్దూరు బాలకృష్ణారెడ్డి, షేక్‌నజీర్, బోరెడ్డి గంగాధర్‌రెడ్డి, ఎంపిడిఓ రాజేష్‌బాబు, పంచాయతీ ఇఒ శ్రీనివాసరావ్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యసేవలు అందించడమే కాకర్ల ట్రస్ట్ లక్ష్యం



**వింజమూరు, సెప్టెంబర్25, ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గంలో పేదలకు అధునాతనమైన మెరుగైన వైద్యసేవలు ఎన్‌టిఆర్ సంజీవిని ఆరోగ్యరథం ద్వారా అందించడమే కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ లక్ష్యమని ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ , లక్ష్మీప్రవీణలు పేర్కొన్నారు . సోమవారం మండలంలోని శంఖవరంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 81మందికి వైద్యపరిక్షలు నిర్వహించారు. 125మందికి పలు రకాల వ్యాధులకు సంబంధించిన వైద్య చికిత్సలు పొందారు. శిబిరానికి వచ్చిన వారందరికీ మందులు ఉచితంగా పంపిణీచేశారు. ఈసందర్భంగా సురేష్ సతీమణి లక్ష్మీప్రవీణ మాట్లాడుతూ కాకర్ల ట్రస్ట్ ద్వారా చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని, ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమాల ద్వారా తమ ట్రస్ట్ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలతో మరిన్ని సేవాకార్యక్రమాలను చేపడతామన్నారు . స్థానిక నాయకులు బోరెడ్డి హాజరత్‌రెడ్డి, బక్కా పోలయ్య, బోరెడ్డి రమేష్‌రెడ్డి, బోరెడ్డి కొండారెడ్డి, బోరెడ్డి పెంచలరెడ్డి, బోరెడ్డి దొరస్వామిరెడ్డి, చింతలబోయిన ప్రకాశం, లింగాలదిన్నె నారాయణ, బక్కా పెంచలయ్య, బక్కా ప్రసాద్, కాకర్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ స్వర్ణోత్సవాలను విజయవంతం చేయండి



**అనుమసముద్రంపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** జిల్లాలో జరుగుతున్న యుటిఎఫ్ 50సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలను జయప్రదం చేయడానికి ఏఎస్‌పేట యుటిఎఫ్ కార్యకర్తలు సోమవారం ద్విచక్రవాహనాల్లో బయలుదేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలను నెల్లూరు, బుచ్చిరెడ్డిపాళెం, రాజుపాళెం, కావలి, కందుకూరు యుటిఎఫ్ సెంటర్లలో పతాకావిష్కరణ కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లాలోని యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లులో ఎస్సీ,ఎస్టీ,బీసీలకు సీట్లు కేటాయించాలి




**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త** భారత ప్రభుత్వం ఇటీవల లోక్‌సభ, రాజ్యసభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందిన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఆరోపించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయలు ఆస్తులు కలిగిన మహిళలు, భూస్వామా మహిళలు, పారిశ్రామికవేత్తల భార్యలు, అత్యున్నత స్థానంలో ఉన్న రాజకీయ నాయకుల భార్యలకు మాత్రమే ఈ మహిళా రిజర్వేషన్ ఉపయోగపడుతుంది తప్ప సాధారణమహిళలకు ఈ రిజర్వేషన్ ఏమాత్రం ఉపయోగం ఉండటం లేదని ఆయన ఎద్దేవ చేశారు. లోక్‌సబ్ సీటుకు 150 కోట్ల రూపాయలకు పైగా అసెంబ్లీ సీటుకు 75 కోట్ల రూపాయలకు పైగా వెచ్చించిన వారికి సీట్లు కేటాయిస్తున్నారు తప్ప కూలీ నాలి చేసుకునే దళిత గిరిజన వెనుకబడిన తరగతుల వారికి అసలు ఏమాత్రం అందడం లేదని ఆయన విచారణ వ్యక్తం చేశారు. ఆ దళిత గిరిజం లేదు. ప్రజాస్వామ్య దేశంలో బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం లేకపోవడం వల్ల అగ్రకులస్తులు కోట్లాది రూపాయలు సంపాదించుకుని రాజ్యాధికారిన్న శాసిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు మహిళా రిజర్వేష్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్ కల్పించానలి మాట్లాడకపోవడం బాధాకరమని అన్నారు. కనీసం మాయావతి పార్టీ కూడా మాట్లాడకపోవడం విచారకరమని అన్నారు. దేశ వ్యాప్తంగా సమాజ్‌వాది పార్టీ మాత్రమే బడుగు, బలహీన వర్గాల వారికి భాగస్వామ్యం ఉండాలని డిమాండ్ చేయడం హర్షదాయకమని ఆయన పేర్కొన్నారు. భారత ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల వారికి అభిప్రాయాలను గౌరవించి మహిళ రిజర్వేషన్లు భాగస్వామ్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రధానమండలిలో రిజర్వేషన్ లేకపోవడం విచారకరమని అన్నారు. రాజ్యసభలో సైతం రిజర్వేషన్ లేని కారణంగా భూస్వాములు, పారిశ్రామిక వేత్తలు ఆస్తులు కంపెనీలను కాపాడుకునేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి సీట్లను మార్కెట్లో వస్తువుల కొనుగోలు చేసుకుంటున్నారని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రజాస్వామ్యం కాస్త ధనస్వామ్యం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇలాంటి పరిస్థితులను మార్పు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో దళిత సంఘర్షణ సమితి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉర్దూ అకాడమి చైర్మన్, డైరక్టర్‌ను తొలగించాలని ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డిమాండ్



**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త** ఉర్దూ అకాడమి కరెంట్ అకౌంట్‌లో ఉన్న 38 లక్షల రూ పాయలను ఉన్నతాధికారుల ఆమోదం లేకుండానే ఖర్చు చేసిన ఉర్దూ అకాడమి చైర్మన్ నదీమ్ అహ్మద్, డైరక్టర్ ఆయూబ్ హుస్సేన్‌పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ జియా ఉల్ హక్ డిమాండ్ చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తిక్కన ప్రాంగణంలో నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి ప్రభుత్వాన్ని తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఉర్దూ అకాడమీ నిధుల కొరత ఉందని ఉర్దూ అకాడమీ కంప్యూటర్ కేంద్రాలకు సరైన సమ యంలో అద్దెలు కూడా చెల్లించని పరిస్థితి ఉండగా ఆయూబ్ హుస్సేన్ అప్పటి చైర్మన్ నదీమ్ అహ్మద్ అండతో నిధులను గోల్‌మాల్ చేశారని వారు ఆరోపించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపితే వాస్త వాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. ఉర్దూ అకాడమీ చైర్మన్, డైరక్టర్ ప్రభుత్వం వద్ద నుంచి హెచ్ఆ ర్‌ఏ తీసుకుంటూ ఉర్దూ అకాడమీ కార్యాలయంలోనే నివాసం ఉండటం ఏమిటని ఉద్యోగులు తమకు జీతాలు పెంచమని కనీసం పే స్కేల్ ఇవ్వమని ఉద్దూ అకాడమీ ఉద్యోగస్తులు పలుమార్లు తమ యూనియన్ ఆధ్వర్యంలో మంత్రులకు మొరపెట్టుకున్న స్పందించకపోవడం దారుణమని అన్నారు. యూనియన్ నాయ కులు తమ బాధలు చెప్పుకోవడానికి మంత్రులను కలవడం జీర్ణించుకోలేక యూనియన్ నాయకులపై అవినీతి ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఉద్దూ అకాడమీ చైర్మన్, డైరక్టర్లు ఉద్యోగస్తులను ఆదుకోకుండా వారిని బెదిరించే స్థాయికి దిగజారారని ఉద్యోగస్తులను బెదిరించే ధోరణిలో సరికాదన్నారు. ఇది ఇలాగే కొనసాగితే ముస్లిం ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉద్దూ అకాడమి కార్యాలయాన్ని ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. 25 సంవత్సరాలు నుండి ఉర్దూ అకాడమీలో చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు జీతాలు పెంచకుండా ప్రభుత్వం ఆటలాడుకుంటుందని, ఉర్దూ అకాడమీ ఉద్యోగస్తులు ఒక పూట తిని ఒక పూట పస్తులుండి ఉద్యోగాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్పందించి వారిని వెంటనే ఆదుకోవాలని ఉద్యోగస్తులకు అండగా నిలువలన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, సయ్యద్ అబ్దుల్ రెహమాన్, షేక్ ఇల్యాస్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ఏర్పాట్లు పూర్తి



**కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీలో మంగళవారం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పైలెట్ ప్రాజుక్టుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను సోమవారం ఆయన పరిశీలించారు. ఇప్పటికే ఈ శిబిరానికి సంబంధిచి మందులు, ఇతర వస్తువులు రావడం జరిగిందని, ప్రజలు ఇటువంటి మంచి అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

## సదరం సేవలు ఉపయోగించుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** కోవూరులోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న సదరం సేవలను రోగులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని డాక్టర్ రవిబాబు అన్నారు. కోవూరులోని సీహెచ్‌సీ కేంద్రంలో సోమవారం ఆయన సదరం సేవలకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న 9 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ పావని ఉన్నారు.

## గోళ్ళవారిపల్లిలో పశువిజ్ఞానబడి



వింజమూరు, సెప్టెంబర్25, ప్రభాతవార్త: వింజమూరు మండలం చాకలికొండ పశువైద్యకేంద్రం పరిధిలోని గోళ్ళవారిపల్లిలో సోమవారం పశువిజ్ఞానబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్‌కొమ్మి కోటేశ్వరరావ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న మందులు గురించి తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పశువైద్యకేంద్రంలో పశువులకు, జీవాలకు సంబంధించిన మందులను పొందవచ్చున్నారు. అనంతరం జీవాలకు నట్టల నివారణామందును తాగించారు. గొంతువాపు నిరోధక టీకాలు వేశారు. పశువులకు గర్భకోశ వ్యాధుల నివారణకు పరిక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైద్యసహాయకులు గోళ్ళ మహేష్, పశువైద్య సిబ్బంది హజరత్తయ్య, భార్గవ్, కృష్ణ, పాడిరైతులు పాల్గొన్నారు.

## మీటర్ రీడర్ల సమస్యల్ని పరిష్కరించాలి



**బిట్రగుంట,సెప్టెంబరు 25 ప్రభాతవార్త** రాష్ట్రంలో మీటర్ రీడర్లు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వినతి పత్రం సమర్పించినట్లు జిల్లా మీటర్ రీడర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బత్తుల రవిచంద్ర తెలిపారు. రాష్ట్రంలో 4 వేల 500 మంది మీటర్ రీడర్లు 15 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన పాత్రయాలోనూ, అసెంబ్లీలోనూ మీటర్ రీడర్లకు థర్డ్ పార్టీ విధానాన్ని రద్దు చేసి నేరుగా వేతనాలు పడేలా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారని అయితే నాలుగు సంవత్సరాల నుంచి అమలు కాలేదని ఆవేదన చెందారు. ఉద్యోగ భద్రత కల్పిస్తామని, సర్వీస్‌ను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం మీటర్ రీడర్లపై కక్ష సాధింపు చర్యగా స్మార్ట్ మీటర్లు బిగించాలని ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ఈ విషయంలో తమ కుమారుడు మనసు మార్చుకొని న్యాయం జరిగేలా చూడాలని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు.

## రెడ్‌క్రాస్‌లో బిజెవైయం మెగా రక్తదాన శిబిరం



**కావలి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త** భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతిరెడ్డి విష్ణుతేజరెడ్డి ఆధ్వర్యంలో కావలి రెడ్‌క్రాస్ భవనంలో సోమవారం పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సేవా పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో యువత భారీగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడారు. రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. బిజెపి దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.డి.విల్సన్, పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణనాయుడు, మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పునూరు మాధవి, భారతీయ జనతా యువమోర్చ జోనల్ ఇన్‌చార్జ్ యశ్వంత్‌సింగ్, బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు బెల్లంకొండ మాల్యాద్రి, కావలి మాజీ అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి. సత్యం, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్, పట్టణ మహిళా మోర్చ అధ్యక్షురాలు ఉదయలక్ష్మి, స్వప్న, కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షులు తిరుపతిస్వామి, వెంకట్‌రెడ్డి, బిజెపి నాయకులు,కార్యకర్తలు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాస్తు, జ్యోతిష్య వైదిక సమ్మేళనంను జయప్రదం చేయాలి

**కావలి రూరల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త** విశ్వకర్మ సేవా ట్రస్ట్ ఆధ్వ ర్యంలో వాస్తు, జ్యోతిష్య వైదిక సమ్మేళనం అక్టోబరు 15వ తేది గుంటూరు అరండల్‌పేట 4వ లైన్‌లోని విశ్వబ్రాహ్మణ కళ్యాణమండపంలో జరుగు తుందని విశ్వకర్మ సేవా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బాలబ్రహ్మాచారి, కోచైర్మన్ డాక్టర్ మాచవరం గిరిశంకర్‌లు తెలిపారు. ఈ సమ్మేళానికి ముఖ్యఅతిథిగా పంచాగకర్త, సిద్ధాంతి, భక్తి టివి ప్రవచనకర్త నయకంటి మల్లికార్జునశర్మ పాల్గొని తన సందేశాన్ని ఇస్తారని తెలిపారు. వాస్తు, జ్యోతిష్యంలో జాతీ య పురస్కారాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సమ్మేళనంలో పాల్గొనదలిచినవారు 9985275538కి ఫోన్ చేసి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని తెలిపారు.

## రానున్న ఎన్నికలలో వైసిపి గాలిలో కొట్టుకుపోవడం ఖాయం



**కావలి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలలో వైసిపి గాలిలో కొట్టుకుపోవడం ఖాయమని తెలుగు దేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మాలేపాటి ఆధ్వర్యంలో కావలి టిడిపి కార్యాలయం వద్ద చేపట్టిన రిలేనిరాహారదీక్షలు సోమవారం నాటికి 12వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో మాలేపాటితో పాటు కావలి నియోజకవర్గ స్థాయిలోని రైతు సంఘం నేతలు, తెలుగు రైతు విభాగం సభ్యులు, టిడిపి కుటుంబ సభ్యులు కూర్చున్నారు. ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడారు. ఈ రోజుకు చంద్రబాబునాయుడుని 17 రోజులుగా జైలులో వుంచారన్నారు. మేము 12 రోజులుగా శాంతియుతంగా రిలేనిరాహారదీక్షలు చేస్తున్నామన్నారు. కనీసం చంద్రబాబుకు జైలులో మంచి వసతులు కూడా కల్పించకుండా కక్ష సాధింపుతోనే ఈ ప్రభుత్వం వ్యవహరించడం దుర్మార్గమన్నారు. చంద్రబాబునాయుడు ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కార్యక్రమంలో అర్హత పొంది లక్షల మంది ఈ రోజు ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. అటువంటి కేసులో ఆయనను జైలుకు పంపించడం జగన్ సైకో ఇజానికి నిదర్శనమని దుయ్యబట్టారు. ఇటువంటి కక్ష సాధింపు సియంని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇప్పటి వరకు చూడలేదని ఇకపై చూడబోరన్నారు. నెల్లూరు జిల్లాకు రాకరాక విమానాశ్రయం వస్తే ఆ భూముల్లో ఈ రోజు ఐదు మిషన్లతో గ్రావెల్ తరలించడం ఒక్క కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడు చైతన్యం కావాలన్నారు. మన రాష్ట్ర భవిష్యత్‌తో పాటు మన బిడ్డల బంగారు భవిష్యత్ కోసం చంద్రబాబునాయుడుని సియంగా చేసుకోవాలని కోరారు. కావలి నియోజకవర్గం నుండి ఈ రిలేనిరాహారదీక్షకు భారీ సంఖ్యలో తరలి వచ్చిన రైతు కుటుంబాలకు, సోదర, సోదరీమణులకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు మాలేపాటి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దీక్షలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రైతుల ఆత్మహత్యల్లో దేశంలో మొదటి స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో వుండటం బాధాకరమన్నారు. రైతు భరోసా కేంద్రాల పేరుతో ఆర్భాటమే తప్ప రైతులకు ఒరిగిందేమి లేదన్నారు. అన్ని విధాల రైతులను అంధకారంలోకి నెట్టిన ఏకైక ప్రభుత్వం ఈ వైసిపి ప్రభుత్వమని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మన్నవ రవి చంద్ర, గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, మంచాల ప్రసాద్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొసైటీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త** : పడుగుపాడు సహకార సొసైటీ పరిధిలోని రైతులు సొసైటీ అందిస్తున్న సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లోని సొసైటీ కార్యాలయంలో సోమవారం మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని వేగూరు , పోతిరెడ్డిపాలెం, గంగవరం, చెర్లోపాలెం గ్రామాల్లో ఒక్కొక్కటి 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణం చేయడం జరిగిందని, అవసరమైన రైతులు ఈ గోదాములను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా ఇనమడుగు గ్రామంలో సొసైటీకి సంబంధించిన పాత భవనం తొలగించి ఆ ప్రాంతంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పూర్తిచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో సీహెచ్‌సీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. 2021-22 రబీ సీజన్‌కు సంబంధించి ధాన్యం తోలిన రైతులకు హమాలీ చార్జీలు విడుదల చేసేందుకు చర్యలు తసీఉకోవడం జరుగుతుందన్నారు. సొసైటీ పరిధిలోని ఉన్న బ్యాంక్ ద్వారా ఇప్పటికే బంగారు రుణాలపై 5 కోట్ల మేర రుణాలు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎస్ఏవో కింద 3.2 కోట్లు, ఎస్టీవో కింద 13 కోట్లు , గృహ రుణాల కింద 60 లక్షల మేర రుణాలు అందించడం జరిగిందన్నారు. సొసైటీలో డిపాజిట్లపై రైతులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని విరివిగా డిపాజిట్లు చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, డైరెక్టర్లు అంబటి ప్రసాద్, గున్నం జనార్ధన్, తదితరులు ఉన్నారు.

## చిన్నారుల మధ్య ఎంవీఆర్ జన్మదిన వేడుకలు



**కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** కోవూరులోని శ్రీనివాసనగర్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎంవీఆర్ లాజిస్టిక్స్ అధినేత ఎం. వెంకటేశ్వరరావు సోమవారం తన పుట్టినరోజు వేడుకలను విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఈ పాఠశాలలోని 70 మంది చిన్నారులకు చాక్లెట్లు బాక్సులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు ఎంవీఆర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటికే ఈ పాఠశాల అభివృద్ధికి ఆయన లక్షలాది రూపాయలను ఖర్చు పెట్టడమే కాకుండా చిన్నారులను తన సొంత ఖర్చులతో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా విజ్ఞాన విహార యాత్రలకు తీసుకువెళ్లడం ఆనవాయితీగా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరుంధతి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## సదరం సేవలు ఉపయోగించుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** కోవూరులోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న సదరం సేవలను రోగులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని డాక్టర్ రవి బాబు అన్నారు. కోవూరులోని సీహెచ్‌సీ కేంద్రంలో సోమవారం ఆయన సదరం సేవలకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న 9 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ పావని ఉన్నారు.

## ప్రధాని జన్మదిన పక్షోత్సవాలలో ప్రజాసేవ



**జలదంకి, సెప్టంబర్25, ప్రభాతవార్త:** దేశప్రధాని నరేంద్రమోడీ జన్మదిన వేడుకల్లో భాగంగ పక్షోత్సవాలలో ప్రజాసేవకు అంకితమైనట్టు భారతీయజనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి పేర్కొన్నారు. భారతీయ జనతాయువమోర్చా ఆంధ్రప్రదేశ్ పిలుపుమేరకు సోమవారం జలదంకి ఆర్.టి.సి బస్టాండ్ ఆవరణలో సోమవారం రక్తదానశిభిరం నిర్వహించారు. బి.జె.వై.ఎం రాష్ట్ర సోషల్‌మీడియా కోకన్వీనర్ వద్దే శ్రీనాద్‌రెడ్డి ఆద్వర్యంలో రెడ్‌క్రాస్ సహకారంతో జరిగిన శిభిరంలో 22మంది యువకులు రక్తదానం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన వంశీధర్‌రెడ్డి పండిడ్ దీన్‌దయాల్ ఉపాద్యాయ జయంతిని పురష్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగ ఆయన మాట్లాడుతు స్వశక్తి భారత్‌కోసం అలుపెరగని పోరాటంచేసిన యోధుడు దీన్‌దయాల్ అనికొనియా డారు. దేశ వ్యాప్తంగ నరేంద్రమోడి జన్మదిన వేడుకలు ప్రజాసేవలో తరించాలన్నది పక్షోత్సవాల లక్ష్యమని అందులో భాగంగానే రక్తదాన శిభి రమని వివరించాడు .రక్తదానానకి ముందుకు వచ్చిన యువతకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బి.జె.పి జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడు బుజ్జిరెడ్డి మాట్లాడుతు దీన్‌దయాల్ ఆశయసాధనకు ప్రధాని మోడీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అన్నారు. సంక్షేమ పధకాలు అట్టడుగు వర్గాల ముంగిటకు తీసుకుపోతున్నామని తెలిపారు. దాతలకు ప్రధాని జ్ఞాపికలను అందజేశారు. దాతలకు భోజన వసతి కల్పించిన మండల యువమోర్చా అధ్యక్షుడు వంటేరు రాకేష్‌రెడ్డిని అభినందించారు, ఈకార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు మారెళ్ళ బ్రహ్మారెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ కన్వీనర్ కదిరి రంగారావు, రాష్ట్ర కిసాన్‌మోర్చా కార్యవర్గ సభ్యులు చల్లా హనుమారెడ్డి, బి.జె.వై.ఎం కోస్తాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ యస్వంత్‌సింగ్, జలదంకి ఎం.పి.టి.సి సభ్యులు కుట్టుబోయిన మాధవ్‌రావు యాదవ్, మండల ప్రధానకార్యదర్శి కంచర్ల శరత్‌బాబు, కలిగిరి మండల అధ్యక్షుడు చంద్రమౌళి, వింజమూరు మండల మాజీ అధ్యక్షుడు గున్నం ప్రసాద్‌రెడ్డి, ఆర్.వి కృష్ణారెడ్డి, యువమోర్చా నాయకులు దళిత మోర్చా మండల అధ్యక్షుడు బలభద్ర ప్రభాకర్, పరసుమధు, ముడి కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా న్యాయస్థానంలో వైసీపీ ఓటమి తధ్యం



**నెల్లూరు సెప్టెంబర్ 25, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజా న్యాయం స్థానం అనేది ఒకటి ఉందని ఆ న్యాయస్థానంలో వైసీపీ చిత్తుచిత్తుగా ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, వైసీపీ ఖాయమని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసనలు భాగంగా రిలే నిరాహార దీక్షలు 13వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేనేత కుటుంబాలతో నిరసన కార్యక్రమాన్ని శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయ జోక్యం చేసుకోని చంద్రబాబు భార్య, కోడళ్లు నేడు జగన్ చేస్తున్న దుర్మార్గపు పనులతో వారు రోడ్ల మీదికి రావాల్సి వచ్చిందన్నారు. చంద్రబాబుకి జైల్లో కనీసం సరైన వసతులు కల్పించకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దీక్షలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, మండల కన్వీరన్ పి ప్రదీప్, కుడుముల చిరంజీవి, చేజర్ల మహేష్, బి నరసింహగిరి, ములుముడి సర్పంచ్ కరుణాకర్, మొహిద్దీన్, ఆర్ శేఖర్, పి గోపాలయ్య, పి హరిబాబు, సురేంద్ర, భాస్కర్, కన్నా బ్రహ్మయ్య, బాపనపల్లి శశి, ఏ నరసయ్య, ఎన్ మదన్ కుమార్‌రెడ్డి, డి మల్లి, దాసరి రమేష్, డిఎస్ రాజగోపాల్, కాయల మధు, జానా శివయ్య, కె పవన్‌కుమార్‌రెడ్డి, రూపక్‌పరదేశి, నరేష్, వి రమేష్‌చౌదరి, వనజారెడ్డి, చేజర్ల కవిత, అల్లం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ::** ప్రజా సమస్యల పరిష్కారానికి గానూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమానిన గ్రామస్తులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరిలు పేర్కొన్నారు. సోమవారం కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఈ స్పందనలో తీసుకువస్తే వాటికి తక్షణమే పరిష్కారం చూపేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి సోమవారం ఈ స్పందన కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పక హాజరవుతారని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో , వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## బుచ్చిలో " నేను సైతం-బాబుతో "



**బుచ్చి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలో టిడిపి నియోజకవర్గం వాణిజ్య విభాగం అద్యక్షులు దుగ్గిశెట్టి హరినాద్ నేతృత్వంలో నేను సైతం-బాబుతో అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరినాద్ మాట్లాడుతు టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం అద్యక్షులు డూండి రాకేష్ ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, మండల పార్టీ అద్య క్షులు ఎం.వి శేషయ్య నేతృతంలో ప్రతి షాపుకు వెళ్లి చంద్రబాబునాయుడు అక్రమ అరె స్టు గురించి వివరిస్తున్నట్లు తెలిపారు. జగన్ మోహన్‌రెడ్డి కక్షతో చంద్రబాబునాయుడ్ని అరెస్టు చేయించారని అన్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును యావత్ ప్రపంచం చూస్తుందని త్వరలోనే ఆయన బైలు పైన బయటకు వస్తారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి నియతృత్వ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. వ్యాపార వర్గాలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అరాచకాలను గమనించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు తాళ్ళ నరసింహస్వామి, వింజం రామానాయుడు, సొల్లేటి ప్రభాకర్, గాదంశెట్టి శ్రీని వాసులు, బండారు వేణు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించడం సమంజసం కాదు




**బిట్రగుంట, సెప్టెంబరు 25 ప్రభాతవార్త** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించడం తగదని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్‌రావు ఆరోపించారు. మండల కేంద్రమైన బోగోలు మేజర్ పంచాయతీలోని చెంచులక్ష్మిపురం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సోమవారం చంద్రబాబునాయుడుకు నేను సైతం చంద్రబాబుకు అండగా అనే పేరుతో భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీలకతీతంగా పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో ప్లకార్డులు పట్టుకొని రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం వద్దు, డాక్టర్ బాబాసాహెబ్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయాలని నినాదాలు చేశారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు, మాఫియాలు పెరుగుతున్నా పట్టించుకోకుండా ఎలాంటి ఆధారాలు లేని నిరాదారమైన ఆరోపణలతో కేసులు నమోదు చేసి చంద్రబాబునాయుడుని రిమాండ్‌కు పంపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. త్వరలోనే చంద్రబాబు నాయుడు ఈ కేసుల నుంచి బయటపడి కడిగిన ఆణిముత్యంలా వెలుపులకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు .రాష్ట్రంలో రాక్షస, ఆటవిక పాలన జరుగుతుందని. పాలనా విధానాలపై ఎవరైనా ప్రశ్నిస్తే అక్రమ కేసులను బనాయించడం, ప్రతిపక్షాలను సైతం ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఆందోళన చేయకుండా గృహ నిర్బంధం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై బనాయించిన అక్రమ కేసులపై ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని అల్లూరు, దగదర్తి మండలాలలో కూడా తమ ట్రస్ట్ పరిధిలో పార్టీలకతీతంగా ర్యాలీలు నిర్వహించి చంద్రబాబు నాయుడుకి తమ సంఘీభావాన్ని తెలియజేస్తామన్నారు. చెంచులక్ష్మిపురం నుండి బయలుదేరిన ర్యాలీ బోగోలు అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకొని విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. చంద్రబాబునాయుడు రిమాండ్ ప్రజాస్వామ్య చరిత్రలోనే చీకటి రోజులుగా వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకటేశ్వర్లు, పీట్ల ప్రత్యూషా, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

## ఎపిసిఆర్‌పిఎఫ్ ప్రకాశం జిల్లా కార్యదర్శిగా నాగిశెట్టి మాధవి



**కావలి రూరల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటక్షన్ ఫోరం(ఎపిసిఆర్‌పిఎఫ్) ప్రకాశం జిల్లా కార్యదర్శిగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి పట్టణానికి చెందిన నాగిశెట్టి మాధవిని నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షులు తిరుపాలు, రాష్ట్ర జాయింట్ కార్యదర్శి ఉదయ్‌కుమార్‌లు నాపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించడం జరిగిందని వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఎల్లవేళలా వినియోగదారులకు అందుబాటులో వుంటూ వారి సలహాలు, సూచనలు తీసుకుంటూ క్రమశిక్షణతో నీతి నిజాయితీగా పనిచేస్తానన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్‌పై నిషేధం విధించిందని అయినా కూడా ఇంకా ప్లాస్టిక్ వాడడం జరుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ నిషేధంపై అధికారులు చొరవ తీసుకొని తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు, ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని లేకుంటే అధికారులతో కలిసి పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా ఫోరం సభ్యులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని తెలిపారు.

## బాటనీ డిపార్ట్‌మెంట్ నూతన గది ప్రారంభం



**కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త** : కోవూరు మండలం నేతాజీనగర్‌లోని వైకేఆర్అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం బాటనీ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి నూతన గదిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీపీ లక్ష్మీప్రసూన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాటనీ అధ్యాపకులు ఎం. జాన్‌పాల్ తన సొంత నిధులతో నూతన గదిని నిర్మాంచారని, ఇందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తలియజే స్తున్నామన్నారు. దీంతో పాటు ఈ గదిలో విద్యార్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు కూడా చేయడం జరి గిందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రామ్‌ప్రసాద్‌రెడ్డి, కళాశాల అధ్యాపకులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జాన్‌పాల్‌ను అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

## జగన్ రెడ్డి కలలు కలలుగా మిగిలి పోతాయ్!




**కలిగిరి, శప్టెంబర్25, ప్రభాతవార్త;** చంద్రబాబునాయుడును, లోకేష్‌బాబును జైల్లోపెడితే వైసిపి గెలుస్తుందని ముఖ్యమంత్రి కలులు కంటున్నారోమోనని, తెలుగుదేశం కార్యకర్తలు వైసిపి కలలను కల్లలు చేసేరోజు దగ్గరలో ఉందని టిడిపి ఉదయగిరి ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు తెలిపారు. సోమవారం బొల్లినేని కలిగిరిలోని రిలే నిరాహారధీక్షలు పాల్గొని నేనుసైతం బాబుతోనే! అంటూ ఇతరులతో గొంతు కలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబునై జైల్లో పెట్టిన తరువాత పార్టీలకు అతీతంగా ప్రజలు చంద్రబాబుకు సంఘీభావంతెలుపుతున్నారన్నారు. చంద్రబాబును జైలుకు పంపినా ప్రజలనుండి బాబును మంల్చలేరన్నారు. 24ఎన్నికల్లో ప్రజలు ఓటుతో వైసిపికి తగిన గుణపాటం చెబుతారన్నారు. ఉదయగిరి నియోజకవర్గపరిదిలోని వింజమూరు మండల యువత ఆద్వర్యంలో కలిగిరిలో రిలేనిరాహారదీక్షలు జరిగాయి ఈకార్యక్రమంలో టిడిపిరాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్సి బొల్లినేని వెంకట రామారావు, బిజ్జంవెంకట క్రిష్ణారెడ్డి ,గొంగడి రఘునాదరెడ్డి, గురిజాల వెంకట రమణయ్య, చెరుకూరినవీన్, గణపం సుదర్శన్ పాల్గొన్నారు.

## స్వచ్ఛత హిసేవతో పర్యావరణ పరిరక్షణ సాధ్యం




**బుచ్చి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలో చైర్‌పర్సన్ మోర్ల సు ప్రజ మురళీ ఆద్వర్యంలో స్వచ్ఛతహిసేవ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో నగర చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం నగర ప్రజలు స్వచ్ఛత హిసేవ పర్యావరణ పరిరక్షలో బాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ బొమ్మ వద్ద నుండి ఈ ర్యాలీ నిర్వహించారు. శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం నగర కమీషనర్ లింగారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలు చెత్తను వీధిలో ఎక్కడపడితే అక్కడ పడవేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఇంటిలోని తడిచెత్త,పొడిచెత్త ,ప్రమాకరచెత్తను వీధిలో ఎక్కడపడితే అక్కడ వేసినందువల్ల చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. ఇంటి వద్దకు పారిశుద్ధ్య కార్మికులకు చెత్తను అందజే యాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రజలు తమ వంతు సహకారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఇస్కపాళెం వైసిపి నాయకులు కోడూరు మదుసూదన్‌రెడ్డి,15 వవార్డు కౌన్సిలర్ అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీలో మంగళవారం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పైలెట్ ప్రాజెక్టు కార్యాక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా సమిష్టి కృషి అవసరమని జిల్లా క్షయ , టీబీ, ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదర్‌వలి అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న శిబిరం ఏర్పాట్లను సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో నలుగురు స్పెషలిస్ట్ డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైతే ఆరోగ్య శిబిరం ద్వారా మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులు, కాన్పుల స్పెషలిస్ట్, చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ , ఈఎన్‌టీ, జనరల్ ఫిజీషియన్, కంటి వైద్య నిపుణులు కూడా సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఈ శిబిరానికి సంబంధించి 110 రకాల మందులు కూడా రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రవిబాబుకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ అహ్మాద్, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, పీహెచ్ఎన్ కె. కిష్టమ్మ, సీహెచ్‌వో కె. నరసమ్మ, ఎంపీహెచ్ఎస్ ఇలియాజ్ తదితరులు ఉన్నారు.

## ఫిర్యాదు వస్తున్నాయి

### - తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు



**కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో పలు ప్రాంతాల్లో రేషన్ పంపిణీ చేస్తున్న ఎండీయూ డ్రైవర్ల నుంచి రేషన్ పంపిణీ విషయమై ఫిర్యాదులు వస్తున్నాయని, తీరు మార్చుకోకపోతే అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ ఎం. పద్మజ హెచ్చరించారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం డీలర్లు, ఎండీయూ డ్రైవర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ పంపిణీ విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన వేళలను ఎండీయూ డ్రైవర్లు తప్పక పాటించాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చూపించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కొంతమంది డ్రైవర్లు పోర్టబులిటీ విషయంలో నిరాకరిస్తున్నారని, అది మంచి పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా అటువంటి డ్రైవర్లు తమ తీరు మార్చుకుని సక్రమంగా సకాలంలో రేషన్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌డీటీ బాలమ్మ, ఉన్నారు.

## దివ్యాంగులకు షాపులు కేటాయించాలని వినతి




**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 25,ప్రభాతవార్త** నెల్లూరు నగర పాలక సంస్థ కార్పొరేషన్ పరిధిలో ఉన్న సొంత షాపింగ్ కాంప్లెక్స్‌లలో దివ్యాంగులకు షాపులు కేటాయించాలని సోమవారం కార్పొరేషన్‌లోని స్పందనలో కమీషనర్ వికాస్ మర్మత్‌ను నవ్యాంధ్ర వికలాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కాలేషా వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీవో నెంబరు 2 ప్రకారం 4 శాతం రిజర్వేషన్లు అమలు పరచమని ఈనెల 4న ఉత్తర్వులు ఇచ్చాయని తెలిపారు. నెల్లూరు నగర పాలక సంస్థ కార్పొరేషన్‌లో దివ్యాంగుల హక్కుల చట్టం-2016 ప్రకారం అర్హులైన దివ్యాంగులకు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లలో షాపులు కేటాయించమని పలుమార్లు వినతిపత్రాలు అందజేశామన్నారు. నెల్లూరు నగర కార్పొరేషన్‌లో నేటి వరకు దివ్యాంగుల రిజర్వేషన్లు అమలుపరచలేదని పేర్కొన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లలో దివ్యాంగులకు కేటాయించిన షాపులను చాలా ఏళ్లుగా భర్తీ చేయలేదన్నారు. దివ్యాంగులకు జీవో ఎంఎస్ నెంబరు 63 ప్రకారం మూడు శాతం రిజర్వేషన్ కేటాయించబడిందని వివరించారు. దివ్యాంగుల హక్కుల చట్టం-2016 ప్రకారం నాలుగు శాతంను కేటాయించమని ప్రభుత్వం మళ్లీ ఉత్తర్వులు ఇచ్చిందని చెప్పారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ కార్యాలయ అధికారులు దివ్యాంగులకు కేటాయించిన మున్సిపల్ షాపులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. లేనిపక్షంలో దివ్యాంగులందరూ హక్కుల సాధనకు తమ కార్యాలయ ఆవరణలోనే ధర్నా నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఎస్ దాన్‌భాష, జబ్బార్, రవీంద్ర, జాఫర్, రాజేష్, ఎం.సునీత తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## 12వ వార్డు కౌన్సిలర్ మృతి

**ఆత్మకూరు,సెప్టెంబర్25,ప్రభాతవార్త:**ఆత్మకూరు పట్టణంలోని 12వ వార్డుకౌన్సిలర్ కొండ యుగలక్ష్మి (40) సోమవారం మృతిచెందారు. అనారోగ్య కారణంగా ఆమె మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 12వ వార్డు కౌన్సిల్‌కు సంబంధించి ప్రధాన సమస్యలను కౌన్సిల్ సమావేశాల్లో తనదైన శైలిలో ఘనంగా విన్పిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి యుగలక్ష్మి , ఆమె భర్త వెంకటేశ్వర్లు విశేషంగా కృషి చేశారు. ఈమె మృతి సమాచారంతో 12వ వార్డు పరిధిలో విషాదచాయలు అలుముకున్నాయి . ఆత్మకూరు పట్టణానికి చెందిన పలువురు వైసిపి నాయకులు యుగ లక్ష్మి మృతదేహాన్ని సందర్శించి తమ సంతాపాన్ని , సానుభూతిని తెలిపారు. యుగలక్ష్మి భర్త , వైసిపి నాయకులు కొండా వెంకటేశ్వర్లును ఓదార్చారు.

# మహావిష్ణువే చంద్రబాబును కాపాడుతాడు

**నెల్లూరు సెప్టెంబర్ 25, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఆ శ్రీమహావిష్ణువే కాపాడుతాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాల యంలో టీడీపీ మాజీమంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో మహాజ్వాలా లక్ష్మి నృసింహా సుదర్శన యాగం చేశారు. రాక్షస సంహారం కోసం శ్రీ మహావిష్ణువు సుదర్శన చక్రాన్ని వినియోగించారని, అంతటి మహత్తు కలిగిన ఈ యాగంతో ఏపీలో జగన్ లాంటి రాక్షస పాలన నుండి, ఏ తప్పు చేయని చంద్రబాబు నిర్దోషిగా విడుదల కావాలని ఆ మహావిష్ణువుని టీడీపీ నేతలు వేడుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సుదర్శన యాగ ఫలితాన్ని త్వరలోనే వైసీపీ నేతలు చవిచూడబోతారన్నారు. మహాశక్తి వంతమైన ఈ యాగంతో రాక్షస పాలన కూడా అంతమయ్యే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ఈ యాగంలో రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ హయాత్‌బాబా, మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి. తాళ్ళపాక అనూరాధ, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, నగర అధ్యక్షుడు మామిడాల మధు, పనబాక భూలక్ష్మి, ప్రశాంత్, కప్పిర శ్రీనివాసులు, కప్పిర రేవతి, బివి లక్ష్మి, అన్నంగి ప్రసాద్, డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్, కాకర్ల తిరు మల నాయుడు, పొత్తూరి శైలజ, కొమారి విజయమ్మ, కొల్లూరి విజయ, అంచూరి జానకి పాల్గొన్నారు.



# బీజేపీ కార్యాలయంలో ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

**నెల్లూరు సెప్టెంబర్ 25, ప్రభాతవార్త-వైద్యం** ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు గుత్తా అశోక్‌నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా యువమోర్చా ఆధ్వ ర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖ అనుబంధంతో రక్తదాన శిబి రం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో దాదాపు 60మందికిపైగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ నేటి నుండి గాంధీ జయంతి వరకు సేవా కార్యక్రమాలను బీజేపీ చేపటడు తుం దన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి సురేంద్రరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్ కుమార్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాసులు, కందికట్ల రాజేశ్వరమ్మ, నమామి గంగే ప్రముఖ్ మిడతల రమేష్, కరణం సుభాషిణి, కుప్పా ప్రసనమ్మ, ఫణిరాజు, కుడుముల గిరికుమార్‌గౌడ్, యశ్వంత్‌సింగ్, హజరత్ యాదవ్, సాంబశివారెడ్డి, బండారు సురేష్‌నాయుడు, మారం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దీనదయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసిన బీజేపీ నేతలు భారతీయ జనతా పార్టీ ప్రముఖ నాయ కుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని సోమవారం నగరంలోని రా మ్మూర్తి నగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు ఘనంగా నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా రెండేళ్లు పూర్తి

**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 25,ప్రభాతవార్త** ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో నెల్లూరు జిల్లా పరిషత్‌ను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తూ జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్‌గా రెండేళ్ల పదవీ కాలంలో విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు జడ్పీచైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. సోమవారం ఉదయం జిల్లా పరిషత్ కార్యాలయంలో రెండేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పరిషత్ ఉద్యోగులు ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన కార్యక్రమంలో ఆనం అరుణమ్మ, విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా జడ్పీచైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ నెల్లూరు రూరల్ జడ్పీటీసీగా గెలుపొందిన తనకు జిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జడ్పీటీసీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ జిల్లా పరిషత్‌ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నట్లు చెప్పారు. పరిపాలనాపరంగా సిబ్బంది సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. కారుణ్య నియామకాలు, ప్రమోషన్లు, బదిలీను పారదర్శకంగా పూర్తి చేసినట్లు చెప్పారు. 30 రోజుల పాటు జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని అనేక సమస్యలకు పరిష్కారం చూపించినట్లు చెప్పారు. జిల్లా పరిషత్ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు విజయ దీపిక పుస్తకాలను పంపిణీ చేసినట్లు పేర్కొ న్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు, బోధనాపరమైన సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు. 15వ ఆర్థిక సంఘం, జిల్లా పరిషత్ సాధారణ నిధుల ద్వారా అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆమె వివరించారు. రాబోయే మూడేళ్ల పదవి కాలంలో కూడా ప్రజా ప్రతినిధులు, అధికారులు తనకు పూర్తి సహాయ సహకారాలు అందించి, జిల్లా పరిషత్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు. అనంతరం జడ్పీచైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, విజయ్‌కుమార్‌రెడ్డి దంపతులను జడ్పీటీసీ సభ్యులు, జిల్లా పరిషత్ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. తొలుత కార్యాలయానికి విచ్చేసిన ఆనం అరుణమ్మ, విజయ్‌కుమార్‌రెడ్డి దంపతులకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలకగా, జిల్లా పరిషత్ ఉద్యోగులు పూల వర్షం కురిపిస్తూ ఆహ్వానించారు. అనంతరం కేక్‌కట్ చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, వైస్ చైర్మన్‌లు శ్రీహరికోట జయలక్ష్మమ్మ, చిగురుపాటి లక్ష్మి ప్రసన్న, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ ఎస్‌ఈలు రంగవరప్రసాద్, అశోక్ కుమార్,డ్వామా పీడీ వెంకటరావు, జడ్పీటీసీ, ఎంపీపీ సభ్యులు, జిల్లా పరిషత్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ వర్కర్లు శాంతియుతంగా తలపెట్టిన ధర్నాని భగ్నం చేయడం దారుణం

**కావలి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త** సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడీ వర్కర్లు తలపెట్టిన ధర్నాని జగన్ ప్రభుత్వం భగ్నం చేసేందుకు వారిని అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమని సిపిఐ(యంయల్) న్యూడెమోక్రసీ నెల్లూరు జిల్లా కార్యదర్శి కరవది భాస్కర్ తెలిపారు. రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా అపరి ష్కృతంగా వున్న అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టియు(సిపిఐయంయల్ న్యూడెమోక్రసీ అనుబంధం), ఏఐటియుసి, సిఐటియు సంఘాల నాయకత్వంలో మూడు అంగన్వాడీ వర్కర్ల యూనియన్లు ఉమ్మిడిగా సోమవారం విజయవాడలో ధర్నాకు పిలుపుని చ్చాయని తెలిపారు. కానీ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరిం చకుండా ధర్నాను భగ్నం చేసేందుకు విజయవాడలోని ధర్నా చౌక్‌ను పోలీస్ బలగాలతో నింపివేసిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాకు తరలివస్తున్న అంగన్వాడీ మహిళలను, కార్మిక సంఘాల నాయకులను ధర్నాకు వెళ్లవద్దని నిన్నటి నుండే పోలీసులు హెచ్చరికలు, నోటీసులు జారీ చేశార న్నారు.అయినా పోలీసుల హెచ్చరికలు లెక్కచేయకుండా ధర్నాకివెళ్తున్న అంగన్వాడీలను, నాయకులను ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధించారని తెలి పారు.కొంతమందిని గృ హ నిర్బంధంలో వుంచారని తెలిపారు. విజయవాడ, ఏలూరు, జంగారెడ్డి గూడెం తదితర ప్రాం తా లలో వందల మందిని అరెస్ట్ చేసి నిర్బంధించారన్నారు. నిర్బంధాలను అధిగమించి విజయవాడకు చేరు కున్న అంగన్వాడీ మహిళలను, నాయకులను రోప్ పార్టీతో అడ్డుకుంటూ ఎక్కడికక్కడ అరె స్టులు చేస్తూ విజయవాడ నగరాన్ని పోలీస్‌నగరంగా మార్చి వేశారన్నారు. ఈ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అరెస్టుచేసిన వారిని వెంటనే వి డుదల చేసి శాంతియుతంగా ధర్నా చేసుకోవడా నికిఅనుమ తించాలని రాష్ట్రప్రభుత్వాన్నిడిమాండ్‌చేశారు. అంగన్వాడీలసమస్యలను వెంటనే పరిష్క రించాలని కోరారు.

## మానికల ఉమామహేశ్వరరావుకు నివాళులర్పించిన మాలేపాటి

**కావలి రూరల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త** కా వలి పట్టణ 18వ వార్డు ఎస్టీ కాలనీకి చెందిన మానికల ఉమామహేశ్వరరావు సోమవారం గుం డెపోటుతో మృతి చెందారు.ఈ విషయాన్ని తెలు సుకున్న తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు వారి నివా సానికి వెళ్లి ఉమామహేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలేపాటితో పా టు టిడిపి వార్డు ఇన్‌చార్జ్ శానంహరి, పార్టీనా యకులు ఎం.శ్రీని వాసులు, సుబ్బారావు, సి.హెచ్.శ్రీనివాసులు, సుభాని, ఘట్టమనేని మనోహర్, యక్కల రమేష్ తదితరులు వున్నారు.



## 98 డిఎస్సీ లో మిగిలిన అభ్యర్థులకు త్వరితగతిన పోస్టులు మంజూరు చేయాలి

**నెల్లూరు,సెప్టెంబరు25 ప్రభాతవార్త-విద్య** 98 డిఎస్సీలో కొద్దిమందికి ఉద్యోగాలు తమ ప్రభుత్వ హయాంలో ఇవ వ్వటం జరిగిందని, మిగిలిన అభ్యర్థులకు కూడా త్వరిత గతిన పోస్టులు మంజూరు చేయా ్య లని తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం శాసన మండలిలో కోరారు. మూడవరోజు మండలి సమావే శాల్లో ఆయన డిఎస్సీ అభ్యర్థుల సాధక బాధకా లను ప్రస్తావించారు.

రాష్ట్ర వ్యా ప్తంగా డిఎస్సీలో అర్హత సాధించిన 4070 మందికి ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యోగాలు కల్పించటమే కాకుండా మినిమం టైం స్కేల్‌ను వర్తింపచేశారని గుర్తుచేశారు. సాహ సోపేతమైన నిర్ణయాన్నితీసుకుని ఉద్యోగులు పొందిన వారి జీవితాల్లో ముఖ్యమంత్రి చిరస్థాయిగా నిలిచిపోయారని, మిగిలిన అభ్యర్థులకు కూడా త్వరితగతిన ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు.



# తెలుగు భాషా వారసత్వాన్ని కొనసాగించాలి

**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 25,ప్రభాతవార్త** తిక్కన, నన్నయ్య, పోతన లాంటి మహానుభావులు అందించిన తెలుగు భాషా వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరగాలని రాష్ట్రఅధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాదికార సంస్థ అధ్యక్షులు పి.విజయబాబు, అధికారులను ఆదేశించారు. సోమవారంసాయంత్రం జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని తిక్కన ప్రాంగణంలో వివిధ ప్రభుత్వ శాఖలలో అధికార భాషగా తెలుగు అమలు తీరుపై రాష్ట్ర అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాదికార సంస్థ అధ్యక్షులు పి.విజయబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే ఒక అపురూపమైన భాష తెలుగు భాష అని, తెలుగు భాష వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని మనం జన్మించడం జరిగిందన్నారు. అమ్మ లాంటి తెలుగు భాషను ప్రతి ఒక్కరూ విస్మరించరాదన్నారు. తెలుగు ప్రజలందరికి తెలుగు భాష పట్ల అభిమానం, గౌరవం ఉంటుందని, అయితే తెలుగు భాష అమలులో వెనుకబడి ఉన్నామని, అధికారులందరూ మాతృభాషకు ప్రాధాన్యతను ఇస్తూ విధి నిర్వహణలో సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఉత్తర ప్రత్యేత్తరాలు తెలుగులోనే చేయాలన్నారు. అప్పుడే వారికి న్యాయం చేకూర్చినట్లు అవుతుందని ఆయన తెలిపారు. నేడు కంప్యూటరీకరణ నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల పరిపాలనా వ్యవహారాల్లో తెలుగు భాష అమలులో కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికిని వాటిని అధిగమించేందుకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను కూడా ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు విజయబాబు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలుగు భాషకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పరిపూర్ణంగా అధికార భాష సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో భావి తరాల అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషా అమలుతో పాటు ఆంగ్ల మాధ్యమాన్ని ప్రోత్సహించడం జరుగుచున్నదన్నారు. నేడు నెల్లూరు నగరంలో చాలా వాణిజ్య భవనాలు ,షాపుల వద్ద బోర్డుల్లో ఆంగ్లంలోనే పేర్లు ఉండటం గమణించడం జరిగింద , ద్విభాషా అమలుగా వాణిజ్య భవనాలు, షాపుల వద్ద గల బోర్డుల్లో తొలుత తెలుగులోను, తదుపరి ఆంగ్లంలో పేర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార భాష సంఘం సభ్యులు డాక్టర్ డి.మస్తానమ్మ, డాక్టర్ టి.వెం కటయ్య, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారా యణమ్మ, ఇతర జిల్లా అదికారులు పాల్గొన్నారు.

